


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

గురువారం 30-04-2026 | పేజీలు :08


## పది ఫలితాలలో నాగార్జున విద్యార్థుల ప్రభంజనం..



**నూతనకల్, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠ శాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగరవేసి నియోజకవర్గ స్థాయి ర్యాంకులు సాధించి మార్కుల ప్రభంజనం సృష్టించారు.నోముల శ్రీనిత 573, రంగు మహాలక్ష్మి 568 మార్కులు సాధించి టాపర్లుగా నిలువగా మరో 22 మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులను సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.కాగా ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మొహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్,సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి,నవ్య,హేమలత, సునీత,యాస్మిన్,స్వప్న,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**వలిగొండ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు టోకెన్ పద్ధతిని తప్పనిసరిగా అమలు చేయాలని కేంద్రాల్లో మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు బుధవారం వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పిఎసిఎస్.ఎఫ్ పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలు అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు వంటి అంశాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు ధాన్యం కొనుగోలు సాపిగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతిని అమలు చేస్తున్నామని దీనిని సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాటించాలని ఆయన పేర్కొన్నారు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి రైతులకు ఆలస్యం లేకుండా సేవలు అందించాలని సూచించారు కొనుగోలు పూర్తయిన వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు రవాణా విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా తగిన లారీలను సమయానికి అందుబాటులో ఉంచాలని కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు వేసవి ఎండల దృష్ట్యా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.టోకెన్ ప్రకారం కేటాయించిన సమయానికే కేంద్రాలకు రావాలని సూచించారు కేంద్రాల్లో తాగునీరు.నీడ.వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు ఆయన వెంట తహసిల్దార్ దశరథ ఆర్ఐ కరుణాకర్ రెడ్డి మార్కెట్ సిబ్బంది రైతులు ఉన్నారు

## రానున్న మూడేళ్లలో 10వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం

### రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో,(విజన్ ఆంధ్ర):** రానున్న మూడేళ్లలో 10 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . నల్గొండ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేశామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బుధవారం ఆయన నల్లగొండ పట్టణం41వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించుకున్న ఇంటిని ఇంటి యజమానులు శ్రీనివాసరావు, పద్మ దంపతుల చే గృహప్రవేశం చేయించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ వచ్చే మూడు సంవత్సరాల్లో పదివేల మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా తెలంగాణలో ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తుండటం విశేషమన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ. 1.70 లక్షల వరకు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు.నల్గొండ పట్టణంలో ఇప్పటికే సుమారు 700 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలకు సంబంధించిన సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.నల్గొండ నియోజకవర్గానికి 10000 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా 5000 ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణములో దేవరకొండ రోడ్డు, నార్కట్‌పల్లి రోడ్డు, తిప్పర్తి రోడ్డు ప్రాం తాల్లో స్థలాలను పరిశీలిస్తున్నా మని, అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ కాలనీ నిర్మాణం చేపడతామని చెప్పారు. గతంలో కలెక్టరేట్ వెనుక భాగము లో జర్నలిస్టులకు 8 ఎకరాల స్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో పరిశీలించడం జరిగిందని, త్వరలో కలెక్టర్ తో మాట్లాడి అవస రమైతే సీఎం దృష్టికి తీసుకుపోయి జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తామ న్నారుధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఓపిక పాటించాలని మంత్రి సూచించారు. మిల్లర్లు తేమ శాతం అధికంగా ఉందని ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియ కొంత ఆలస్యమైందని, ఇప్పటికే 50 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వర గా కొనుగోలు చేసేలా అధికారులతో, కలెక్టర్‌తో నిరంతరం సమీక్ష చేస్తు న్నామని వెల్లడించారు.అలాగే నల్గొండలో వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నామని మంత్రి తెలిపారు. మేయర్, అధికారులతో సమన్వయం చేస్తూ ట్యాంకులను నింపడం, అవసరమైన చోట బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మేయర్ బుర్రి చైతన్య , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ , కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, మామిడి కార్తీక్, తదితరులు ఉన్నారు.

## చైన్ స్నాచర్ ఆట కట్టించిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు

### 4 తులాల బంగారం, బైకు,మొబైల్ స్వాధీనం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( విజన్ ఆంధ్ర ):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో చైన్ స్నాచింగ్ కేసును వన్ టౌన్ పోలీసులు 24 గంటల వ్యవధిలోనే చేధించి నిందితుడిని అరెస్ట్ చేసి,అతని వద్ద నుండి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను (మిగతావార్త 2వ పేజీలో )

## ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):** జిల్లాలోని ప్రతి నివాస ప్రాంతంలో ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున, నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధ ప్రాతి పదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు. బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. అన్ని (మిగతావార్త 2వ పేజీలో )

# సర్వదేవతల సమ్మేళనం బొడ్రాయి సంబురం

**వలిగొండ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర)**

మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి(నాభిశిల) పునప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ భక్తులు బొడ్రాయి కి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేశారు.అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహోమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతల కు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నామని అన్నారు దుష్టశక్తులు పకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని వారు తెలిపారు గురువారం రోజున జరిగే శ్రీ దుర్గమ్మ తల్లి కళ్యాణానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలు హాజరవుతారని గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమంలో



స్థానిక సర్పంచ్ మోటే జంగమ్మ లింగస్వామి ఉప సర్పంచ్ కాలే హేమలత పరమేష్ మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం మాజీ ఎంపీటీసీలు మోటే నరసింహ ఉద్ధగిరి భాస్కర్ గ్రామ నాయకులు పరంధాములు బుచ్చయ్య మస్కు నరసింహ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పలుసం బాలరాజు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్ ఉలిపే పాండు ఉద్ధగిరి శంకరయ్య కోరబోని రాజయ్య గొలనుకొండ స్వామి వార్డు మెంబర్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో పెన్ పహాడ్ జోరు

## 98.6 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థుల ఘనవిజయం

**పెన్ పహాడ్, ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర)**

బుధవారం విడుదలైన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో పెన్ పహాడ్ మండలం అద్భుత ప్రతిభను కనబరిచింది. మండల వ్యాప్తంగా విద్యార్థులు సమిష్టిగా రాణించి 98.6 శాతం ఉత్తీర్ణతను సొంతం చేసుకున్నారు. మొత్తం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 302 మంది విద్యార్థులు ఘన విజయం సాధించారు.

**ఏడు పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత:**

మండలంలోని విద్యా ప్రమాణాలకు అద్దం పడుతూ ఏడు పాఠశాలలు నూరు శాతం ఫలితాలను సాధించాయి. జెడ్పిహెచ్ఎస్ అనాజిపురం, భక్తా లపురం, చీదేళ్ల, గాజుల మల్కాపురం, జెడ్పిహెచ్ఎస్ పెన్ పహాడ్, కేజీబీవీ పెన్ పహాడ్, బీసీ గురుకుల సింగిరెడ్డిపాలెం పాఠశాలలు ఈ ఘనత సాధించిన జాబితాలో ఉన్నాయి.

**ప్రతిభ చాటిన టాపర్లు:**

సింగిరెడ్డిపాలెం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు జె. సింధు, డి. వర్షిత 571 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో పెన్ పహాడ్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని కె. అఖిల 524 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది.

ఎంఈఓ హర్షం:

మండలంలో నమోదైన ఈ అద్భుత ఫలితాల పట్ల మండల విద్యాశాఖ అధి కారి ఎన్.రవి హర్షంవ్యక్తం చేశారు. ఈవిజయానికి కృషి చేసిన విద్యా ర్థు లకు, పట్టుదలతో బోధించిన ఉపాధ్యాయులకు, పర్యవేక్షించిన ప్రధానో పాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు




తెలియజేశారు. రాబోయే రోజుల్లోమరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనివిద్యార్థులను ఆకాంక్షించారు.

# గుండాలలో డీజిల్, పెట్రోల్ కొరత తీవ్రం

## పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూలు

**గుండాల, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలంలో డీజిల్,పెట్రోల్ కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. పెట్రోల్ బంకులో నిల్వలు తగ్గిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం వేళల నుంచే బంకు వద్ద ట్రాక్టర్లు,బైకులు, కార్లు, ఆటోలు,వాణిజ్య వాహనాలు భారీ క్యూలలో నిలబడుతున్నాయి.దీంతో పెట్రోల్ బంకు పరిసరాల్లో తీవ్ర రద్దీ నెలకొంటోంది.డీజిల్,పెట్రోల్ కొరత ప్రభావం ఎక్కువగా రవాణా రంగంపై పడుతోంది.సరుకుల రవాణా వాహనాలు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తుండటంతో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటున్నాయి.రైతులు కూడా ట్రాక్టర్లకు డీజిల్ అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే సమయంలో సరఫరా ఆలస్యమవడం,ధరలు పెరగవచ్చనే భయం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.దీంతో వాహనదారులు ముందుగానే ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది.పెట్రోల్ బంకు నిర్వాహకుల ప్రకారం,సరఫరాలో అంతరాయం కారణంగా ఈ పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది.అధికారులు తక్షణమే స్పందించి సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతి అరికట్టాలి: తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర )**



తుంగతుర్తి మండలం, నియోజకవర్గ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలను వెంటనే అరికట్టాలని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. కేంద్రాల్లో నిర్వాహకులు, సంబంధిత అధికారులు కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.ఒక కేంద్రంలో తూకాల్లో మోసం జరుగుతుండగా, మరొక కేంద్రంలో రైతుల వద్ద తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేసి ఐకెపి ద్వారా మద్దతు ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. అలాగే మిల్లర్లతో కుమ్మక్కై తూకాల్లో కటింగ్ చేయించడం జరుగుతోందని విమర్శించారులారీ లోడింగ్ సమయంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయని, లారీలో వేసిన బస్తాల కంటే ఎక్కువగా ట్రక్ షీట్‌లో నమోదు చేసి రైతులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధమైన మోసాల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు కొందరు భాగస్వాములై ఉన్నారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అన్ని కొనుగోలు కేంద్రాల్లో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి, అవినీతిని అరికట్టాలని, రైతాంగాన్ని కాపాడాలని సీతయ్య కోరారు.ఈ సమావేశంలో మండల నాయకులు గోపగాని రమేష్, ఉప్పల నాగమల్లు, నల్లబెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జడ్పి సిఇఓ శిరీష, మిషన్ భగీరథ ఈ.ఈ అరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, డీపీఓ యాదగిరి, అడిషనల్ డీఆర్డీఓ ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎఇఇ, ఎపిఓ, ఎంపీఓలు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ ఆట కట్టించిన మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

బుధవారంమిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు వన్ టౌన్ స్టేషన్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ నెల 27న మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంప్రదాయ క్యాటరింగ్ హోటల్ బజార్లో ఒక మహిళ కాలినడకన వెళ్తుండగా, సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు మండలం, రేవూరు గ్రామానికి చెందిన జాజం గోపీచంద్ అనే దుండగుడు ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు.బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సిఐఎం నాగభూషణరావు ఆధ్వర్యంలో విచారణను వేగవంతం చేశారు.స్థానిక సీసీ టీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు,సాంకేతిక పరిజ్ఞానాన్నిఉపయోగించి నిందితుడి కదలికలను గుర్తించారు.నిందితుడిని అదుపులోకితీసుకున్నారు. నిందితుడు నుంచి నాలుగు తులాల బంగారు గొలుసు, బైక్, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో ఉంటూ ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. జల్సాలకు బానిసైన అతడు ఇటీవల కారును కిరాయికి తీసుకుని వెళుతూ, యాక్సిడెంట్ చేయడంతో కారు డ్యామేజ్ అయిందని, దాదాపు రిపేరుకు రెండు లక్షల ఖర్చు అవుతుందని తెలిసి ఈజీగా డబ్బులు సంపాదించేందుకు దొంగతనం చేసేందుకు పూనుకున్నాడని దానిలో భాగంగా ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేస్తూ బంగారం దొంగిలించాడని తెలిపారు. నేరం జరిగిన అతి తక్కువ సమయంలోనే చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న వన్ టౌన్ సి ఐ, ఎస్ ఐ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం,పోలీసు బృందం నల్ల గంతుల శ్రీను, గద్దెల హుస్సేన్, వీరబాబు,నరసింహ ప్రసాద్ లను డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతున్నాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. మహిళలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పద వ్యక్తి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. కార్లు అద్దెలకిచ్చేవారు అద్దెకు తీసుకుంటున్న వారి ఆర్థిక స్తోమతను, డ్రైవింగ్ నైపుణ్యాన్ని పూర్తిగా అంచనా వేసి కార్లు అద్దెకు ఇవ్వాలని కోరారు. ఇటీవల కొందరు యాక్సిడెంట్లు చేస్తుండగా మరికొందరు కార్లను అక్రమాలకు వినియోగిస్తున్నారని, ఇంకొందరు కిరాయికి తెచ్చిన కార్లను కుదువ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని వీటిని కట్టడి చేసేందుకు కార్లు కిరాయిలకు ఇచ్చేవారు జాగ్రత్త వహించాలని సూచించారు.

# విద్యార్థినాయకుల ముందస్తు అరెస్టు

**గరిడేపల్లి, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**




ఫీజు రీయంబర్స్మెంట్ సమస్యలపై విద్యాసంస్థల బంద్ పిలుపు నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మండల యూత్ కార్యదర్శి పెండెం సుందరయ్యతో పాటు పెండెం శంకర్, పెండెం శ్రీను, కొప్పు అంజి, పెండెం విఘ్నేష్, మామిళ్ళ మండవ శివలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని యువజన నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడానికి ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి ఫలితాల్లో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం.. 100% ఉత్తీర్ణత

**నడిగూడెం, ఏప్రిల్ 29 ( విజన్ ఆంధ్ర ):**



మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సంవత్సరం పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సులోచన, కరస్పాండెంట్ బి. మహేష్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఫలితంగా ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.పాఠశాలకు చెందిన బి. మధులత 536 మార్కులతో టాపర్‌గా నిలిచింది. అలాగే బి. కార్తిక్ 519 మార్కులు, కీర్తన 511 మార్కులు, కరిష్మా 510 మార్కులు, రాకేష్ 506 మార్కులు, భువన్ ప్రకాష్ 506 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## మంత్రి ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**చిలుకూరు ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర ):**



నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి పై అనుచిత వాక్యాలు అసత్య ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిలుకూరు ాx హనుమా నాయక్ కి పిర్యాదు చేయడం జరిగిందని చిలుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లు నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సోశీదుమియా, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు వంగూరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నూకపంగు మణికంఠ, భద్రం రాజు పిచ్చయ్య, అమృనాయక్, సుల్తానీ అచ్చయ్య పాల్గొన్నారు.

## పది పరీక్ష ఫలితాలలో శాంతినికేతన్ ప్రభంజనం

**దామరచర్ల,ఏప్రిల్ 29 ( విజన్ ఆంధ్ర):**



ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో దామచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణతను సాధించింది.36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది ఉత్తీర్ణత ను సాధించారు.బాల వర్ష త 569 మార్కులు సాధించి మండలం లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.గడ్డం లావణ్య 555 ,పి కిరణ్ రెడ్డి 542 మార్కులను సాధించారు.21 మంది 500 ల మార్కుల కు పైగా సాధించారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిమా మేరీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బిష్మారెడ్డి ,సత్యనారాయణ ,శ్రీను ,కిషన్ ,శేఖర్ ,జాన్ పీటర్ ,సిస్టర్ రాణి ,దుర్గ తదితరులు పాల్గొన్నారు..

## పెన్షన్ దారులకు తీరిన కష్టాలు..

## సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య కు కృతజ్ఞతలు..

**చిలుకూరు, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర )**



చిలుకూరు మండల కేంద్రంలో ప్రతి నెల వృద్ధులు, వికలాంగులు,ఒంటరి, వితంతువులు, మహిళలు ప్రజలు పెన్షన్ తీసుకొనుట కొరకు పాత చిలుకూరు వరకు వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొని వెళ్లి పెన్షన్ తీసుకోవాలంటే అక్కడ కనీసం కూర్చోవడానికి కూడా స్థలము లేక ఇబ్బంది పడుతూ ఉండేవారు.పెన్షన్ దారులు అందరూ కలసి ఇటీవల గెలిచినా గ్రామ సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ నాగయ్య దృష్టికి తీసుకుపోగా పాలక ొవర్గ సమావేశం లో చర్చించి గత మూడు సంవత్సరాల క్రితంఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాలు ను పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వడం కొరకు ఉపయోగించాలని తీర్మానం చేశారు. దానిలో భాగంగా ఈ నెల పెన్షన్ కోసం సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు పాలక వర్గానికి ప్రజలు, పెన్షన్ దారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, పాలకవర్గ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పెద్దలు, పెన్షన్ దారులు పాల్గొనడం జరిగింది.

## శాలిగౌరారం నూతన తహసిల్దార్గా కె మాధవరావు

**శాలిగౌరారం, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



శాలిగౌరారం నూతన తహసిల్దారుగా కె మాధవ రావు బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.ఇదే కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న బిట్ల వరప్రసాద్ ఇన్చార్జి ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.నూతన తహసిల్దార్ నియామకంతో మండల పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఘన విజయం

**తుంగతుర్తి, ఏప్రిల్ 29( విజన్ ఆంధ్ర):**

తుంగతుర్తి మండలంలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలు అత్యంత ఉత్సాహాన్ని నింపాయి. మండలంలో మొత్తం 99.77 శాతం ఉతీ ్ణత నమోదై, విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకుంది. మండలంలోని పాఠశాలలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొట్టిపర్తి 94 శాతం ఫలితాలను నమోదు చేయగా, మిగతా అన్ని పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.మండల టాపర్‌గా ఆర్‌పి ఆర్‌పి పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి వెలుగు లిఖిత 569 మార్కులు సాధించి మొదటి స్థానం పొందింది. మేరీ మదర్ పాఠశాల విద్యార్థి షేక్ యాసీన్ 556 మార్కులతో రెండవ స్థానం సాధించాడు.మొత్తం 454 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 453 మంది ఉత్తీర్ణులై మండలానికి గర్వకారణమయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారమే ఈ అద్భుత ఫలితాలకు కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కరివిరాలలో ఉచిత కంటి పరీక్షలు

**నడిగూడెం, ఏప్రిల్ 29 ( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని కరివిరాల గ్రామ పంచాయతీలో బుధవారం రోజున మ్యాక్స్ విజన్ హాస్పిటల్ (ఖమ్మం) ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని సర్పంచ్ మరోజు పార్వతమ్మ వెంకటాచారి ప్రారంభించారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రానబోతు రామ్ రెడ్డి రమాదేవి, మాజీ సర్పంచ్ రానబోతు రామ్ రెడ్డి, కార్యదర్శి అన్వర్ పాషా, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన సర్కార్ విద్యార్థులు

### గుండాల ప్రభుత్వ పాఠశాలలో 37 మంది వందశాతం ఉత్తీర్ణత

**గుండాల ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**





పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గుండాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించి సత్తా చాటారు. గుండాల మండలంలో 8 పాఠశాలలోని విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి ఔరా అనిపించారు.ఆదర్శంగా... గుండాల హైస్కూల్... 10వ తరగతి పరీక్ష ఫలితాలలో గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్తా చాటింది.బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచింది పాఠశాలలో గత ఏడాది 36 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా అందులో అందరూ పాసయ్యారు ఈ ఏడాది 37 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా అందులో అందరూ పాసయ్యారు వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పదో తరగతి పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించడమేలక్ష్యంగా పెట్టుకున్నాం ఉదయం,సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాం విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించి పరీక్షలకు సిద్ధం చేశాం తమ పాఠశాలకు చెందిన 37 మంది విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉన్నది. ఈసారి పాఠశాలలోవిద్యార్థుల సంఖ్య పెంచి మండల స్థాయిర్యాంకుసాధించేవిధంగాకృషిచేస్తామనిప్రధానోపాధ్యాయురాలు అన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా చిలక రమేష్

**నడిగూడెం, ఏప్రిల్ 29 ( విజన్ ఆంధ్ర):**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నడిగూడెం మండల అధ్యక్షుడిగా చిలక రమేష్‌ను నియమించారు. ఈ మేరకు ఫోరం సూర్యపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిలక రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీ ఏర్పాటు కానుందని, దాని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమరుల కుటుంబాలు మరియు జైలు పాలైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఉద్యమకారులందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్‌తో పాటు కోదాడ నియోజకవర్గ ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేశ్వరరావు, మునగాల మండల అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాతంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సత్రంలో మహా అన్నదాన కార్యక్రమం

**గరిడేపల్లి, ఏప్రిల్ 29: విజన్ ఆంధ్ర**



పవిత్ర కృష్ణా నది తీరాన వెలసిన ప్రసిద్ధ పంచనర సింహ క్షేత్రాలలో ఒకటైన శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఏప్రిల్ 30 శుక్రవారం అర్ధరాత్రి అనంతరం తెల్లవారితే శని వారం స్వామివారి కళ్యాణో త్సవాలు వైభవంగా నిర్వ హిం చనున్నట్లు గౌడ అన్న దాన సత్రం ప్రధాన కార్యదర్శి గుండు గురవయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా గౌడ దాతల సహకారంతో గౌడ అన్నదాన సత్రంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిసున్నట్లు పేర్కొన్నారు. భక్తులు, గౌడ సహోదరులు, గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గరిడేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం
## ఎస్ఎస్సీ ఫలితాల్లో 99.23 శాతం ఉత్తీర్ణత

**గరిడేపల్లి, ఏప్రిల్ 29: విజన్ ఆంధ్ర**



గరిడేపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2026 ఎస్ఎస్సీ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవీ, ఒక మోడల్ స్కూల్, ఒక ప్రైవేట్ పాఠశాల కలిపి మొత్తం 11 పాఠశాలల నుంచి పరీక్షలకు హాజరైన 263 మంది విద్యార్థుల్లో 261 మంది ఉత్తీర్ణులై 99.23 శాతం ఫలితాలు సాధించారు. 150 మంది బాలురు, 113 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు బాలురు మాత్రమే అనుత్తీర్ణుల య్యారు. మండలంలోని 11 పాఠశాలల్లో 9 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నాగార్జునపు మణి బ్రహ్మచారి నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి కు చెందిన ఈ విద్యార్థి 548 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. రెండవ స్థానంలో బి. వెన్నెల నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయినిగూడెం కు చెందిన ఆమె 542 మార్కులు సాధించారు. మూడవ స్థానంలో నకిరేకంటి భార్గవ్ నిలిచి 535 మార్కులు సాధించారు. ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీతావారి గూడెం కు చెందిన విద్యార్థి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిల్, ఖాజా మొయినుద్దీన్, సీఆర్పీలు అశోక్ కుమార్, రామకృష్ణ, నాగేంద్రమ్మ, మణి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కేజీ బీవీ గురుకుల పాఠశాల విద్యార్థులు

**పాలకవీడు, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర)**

బుధవారం నాడు విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కే జీబీవీ పాలకవీడు పాఠశాల విద్యార్థులు 100% పరీక్ష ఫలి తాలు సాధించారు 49 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుక గా 49 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించారు అత్యధిక మార్కులు ఆర్. అంజలి, 530/600 కే. యామిని, అక్షిత 529/600 మార్కులు సాధించారు. 16 మంది బాలికలు 500 పైగా మార్కులు సాధించారు 100% పరీక్ష ఫలితాలు సాధించినందుకు స్పెషల్ ఆఫీసర్ బి, సుజాత, హర్షం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులకు 100% ఫలితాలు సాధించినందుకు బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు.





## నూరు శాతం ఫలితాలతో గురుకుల విద్యార్థుల సత్తా

**నడిగూడెం, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. మొత్తం 78 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరై అంద రూ ఉత్తీర్ణత సాధించడం విశేషం. విద్యార్థినుల్లో కె. శ్రావణి 546 మార్కులు సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానం పొందగా, బి. సంజన మరియు వి. యశ్వితలు తలా 541 మార్కులు సాధించి తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాణి ఉపాధ్యాయులను అభినం దించడంతో పాటు, ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. అలాగే నడిగూడెంలోని బాలికల ఉన్నత పాఠశాలలో కూడా పదవ తరగతి ఫలి తాల్లో నూరు శాతం ఉత్తీర్ణత నమోదైంది. 28 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించారు. వీరిలో నలుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం గమనార్హం అని పాఠశాల ప్రిన్సిపాల్ కరుణ తెలిపారు. ఇక నడిగూడెం మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం 27 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదు చేశారు. బొమ్మిడి మైతిలి 560 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. మొక్కా లిఖిత్ 540 మార్కులు, కంపసాటి చైతన్య లక్ష్మి 535 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దర్రా ఉపేందర్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు
## - మండలం లో 98.61 శాతం ఉత్తీర్ణత

**మునగాల ఏప్రిల్29 (విజన్ ఆంధ్ర)**



మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు విద్యలో తమ ప్రతిభను చాటుతూ మరోసారి విజయపథంలో ముందంజ వేశారు. తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మండల ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. మండలంలో మొత్తం 10 హైస్కూల్ లు, 1 కేజీబీవీ, 1 మోడల్ స్కూల్, 1 గురుకుల పాఠశాల, 3 ప్రైవేటు పాఠశాలలు ఉండగా మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో. పి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల టాపర్ గా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కామళ్ళ జస్వంత్ 563 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు, అదే పాఠశాల చెందిన విద్యార్థి పి లోకేష్ 556 మార్కులు సాదించి మండల ద్వితీయ స్థానంలో నిలిచాడు.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మొత్తం 360 మంది విద్యార్థులకుగాను 355 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 98.61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వంలో కష్టపడి చదవడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించాలనిఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారి కృషిని ప్రశంసించారు. గురుకుల పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని మరోసారి ఈ ఫలితాలు నిరూపించాయి.

## పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే హవా

**గుండాల, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలంలో పదవ తరగతి పరీక్షల ఫలితాలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిం చాయి. ముఖ్యంగా బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచి మండలంలో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. మండలంలోని 8 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 252 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 251 మంది ఉత్తీర్ణత సాధించి 99.6 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో ఇది గర్వకారణంగా నిలిచింది. 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించిన ప్రథమ స్థానంలో వెల్మజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సంఘీ యశస్వి మండలంలో నిలి చింది. ద్వితీయ స్థానంలో సుద్దాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన మరాఠీ ప్రత్యూష 570 మార్కులతో తృతీయ స్థానం గుండాల మోడల్ స్కూల్‌కు చెందిన అభినయశ్రీ 561 మార్కులతో ప్రతిభ ను చాటారు. ఈ ఫలితాల్లో బాలికలే ముందంజలో నిలవడం గమనార్హం. విద్యార్థుల కృషి, పట్టుదల మండల విద్యా రంగానికి కొత్త ఉత్సాహాన్ని అందించింది. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలు దాదాపు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం. ఈ విజయానికి పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారని అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మండలంలో విద్యార్థుల ఈ ప్రదర్శనపై స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం

**నేరేడుచర్ల, ఏప్రిల్ 29 విజన్ ఆంధ్ర:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహి స్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా నేరేడుచర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా రవాణా వాహనాలను బస్సులు ఆటోలు ఇతర వాహనాలను తనిఖీ చేయడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారు అని నిగా ఉంచారు. అనంతరం స్థానిక ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై చిరంజీవి తెలిపారు. డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో పంచాయితీ కార్మికుడు మృతి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( విజన్ ఆంధ్ర ):**

మండల కేంద్రమైన దామరచర్ల గ్రామపంచాయతీ కార్మికుడు ముడుసు సైదులు (40) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాయి దుర్గ నగర్ సమీపంలో మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తు చేస్తుండగా, పొరపాటున విద్యుత్ షాక్ గురికావడంతో తీవ్రం గాగాయపడ్డాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం మిర్యాల గూడ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని సమా చా రం. మృతునికి భార్య వెంకటరమణ, కుమారుడు గోపి, కుమార్తె రేవతి ఉన్నారు. మరో రెండురోజుల్లో గ్రామంలో ముత్యాలమ్మ జాతర పెద్ద ఎత్తున జరగనున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించే క్రమంలో ప్రమాదవశాత్తు సైదులు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సంఘటనపై భార్య వెంకటరమణ ఫిర్యాదు మేంకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపార

## జనాభా గణన మొదటి బ్యాచ్ ముగింపు సమావేశం

**పాలకవీడు, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



పాలకవీడు మండలంలో నిర్వహించిన జనాభా గణన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం లో తహసీల్దార్ పోలే కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు జనాభా గణన కార్యక్రమంలో ప్రతి అంశాన్ని పూర్తిగా అర్థం చేసుకుని ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టే ఈ కీలక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా, ఈరోజు నిర్వహించిన ఫీల్డ్ ట్రైనింగ్ కార్యక్రమంపై ఉపాధ్యాయులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఏఎస్ఓ విజయ గారు మరియు మాస్టర్ ట్రైనర్లు నల్ల శ్రీనివాసులు, షేక్ యూసుఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

**చిట్యాల ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర)**




చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో కిషోర బాలికల సంఘాల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కాటం వెంకటేశం మాట్లాడుతూ, 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికల పట్ల కుటుంబ పెద్దలు ప్రత్యేక బాధ్యత వహించాలని సూచించారు. ముఖ్యంగా బాలికల చదువు, ఆరోగ్యం మరియు వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా తల్లిదండ్రుల సంరక్షణ ఉండాలని ఆయన కోరారు. బాలికలు కూడా తల్లిదండ్రుల మాటను గౌరవించి, క్రమశిక్షణతో పెరిగినప్పుడే సమాజంలో ఉత్తమ గుణవంతులుగా గుర్తింపు పొందుతారని హితవు పలికారు .ప్రస్తుత కాలంలో పిల్లల సెల్‌ఫోన్ వాడకంపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని ఆయన హెచ్చరించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ,వారిలో మనోధైర్యాన్ని నింపేలా కుటుంబ సభ్యులు తోడ్పడాలని పిలుపునిచ్చారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలని,చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ సదస్సులో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు,కురు యాదయ్య, ఆనగంటి నరేష్,వీవోఏ అధ్యక్షురాలు శ్రీలత,ఆశా వర్కర్ గుండెబోయిన మమత,మోర అండాలు,కిషోర బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో మెరిసిన ఆణిముత్యాలు

**మునుగోడు, ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర):**



మండల పరిధిలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులకు555/600 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన దాము శ్రీవల్లి540/600 మార్కులు రెండవ ర్యాంకు సాధించిన దాసరి యామిని పదవ తరగతి ఫలితాల్లో టాపర్ లు గా నిలిచారు ర్యాంకు లు సాధించుటకు కృషి చేసిన తల్లితండ్రులతో పాటుగా ఉపాధ్యాయులకు పాదాభివందనలతో కృతజ్ఞతలు తెలియపరిచారు,ఉపాధ్యాయ బృందంతో పాటుగా అనునిత్యం మాకు తోడుగా ఉంటూ మంచిమార్కులు సాధించుటకు సహాయ సహకారాలు అందించిన వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డికి, ఉప సర్పంచ్ వెదిరె విజేందర్ రెడ్డికి విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**మునుగోడు ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



మునుగోడు మండల పరిధిలోని పులిపల్పుల రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన నిర్వహించారు, ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రామకృష్ణ బాబు మాట్లాడుతూ. రైతులు అధిక దిగుబడులు నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలంటే మేలైన మెలకువలు అవలంబించాలన్నారు, తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి నిచ్చే వంగడాలను వాడాలన్నారు, ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలనీ సూచించారు, పంటకు అనుగుణంగా ఎరువులు వాడాలి, రైతులు సేంద్రియ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులను అవలంబించాలన్నారు, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి వంగడాలను పండించాలన్నారు,ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు, ప్రభుత్వము ఆయిల్ పాముకు సబ్సిడీలు అందిస్తున్నాయి కాబట్టి రైతులు ఆయిల్ ఫామ్ పంటపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు, ప్రభుత్వము అందిస్తున్న రాయితీలను శాస్త్రవేత్తల సలహాలను రైతులు పాటించాలని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,గ్రామ సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు,డివిజన్ ఆత్మ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి పద్మజ,ఉద్యానవన అధికారి విద్యాసాగర్,కంప సాగర్ శాస్త్రవేత్త సాయి ప్రియ,గ్రామ ఉపసర్పంచ్ పందుల అంజయ్య , వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ, వహీద్,మార్కెటింగ్ డైరెక్టర్ ఉప్పర బిగోని నరసింహ, రైతులు బొలుగురి నరసింహ, అందుగుల యాదయ్య, బొల్లం సైదులు, బొలుగురి ముత్తయ్య,గోపాల్,శేఖర్ రెడ్డి, మహేష్, రమేషు, అశోకు,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం చేసిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

**మునగాల, ఏప్రిల్29 (విజన్ ఆంధ్ర)**



రోడ్డు ప్రమాదానికి కారణ మైన వ్యక్తికి కోర్టు జైలు శిక్ష తో పాటు జరిమానా విధిం చింది. నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదం కలిగించి నం దుకు నిందితుడిని దోషి గా తేల్చిన న్యాయస్థానం, అతనికి 1సంవత్సరం కాలం జైలు శిక్ష,1500 రూ.. జరి మానా విధించింది. మున గాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం 23-10-2017న ఆకు పాముల గ్రామానికి చెందిన తాళ్ళపాక సత్యం, అతని స్నేహితుడు వీరబాబు లు రాత్రి 7 గంటల సమయంలో ఆకు పాముల గ్రామం నుండి కోదాడ వైపు సర్వీసు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన కందుల శ్రీను తన ఆటోను వేగంగా మరియు అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల ప్రమాదం సంభవించి తాళ్ళపాక సత్యం అక్కడికక్కడె మృతి చెందాడు. వీరబాబు కు గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోదాడ కోర్టు నందు సాక్షులను విచారణ చేయగా, నిందితుడి నిర్లక్ష్యం స్పష్టమైంది. విచారణ అనంతరం కోదండ సెకండ్ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ జకియా సుల్తానా నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 1500 రూపాయల జరిమానా విధించారని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు, ఈ కేసు నందు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టినందుకు ఎస్ఐ ప్రవీణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ డి శ్రీను లను కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి అభినందించారు.. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిమండల టాపర్

**దామరచర్ల :ఏప్రిల్ :29 ( విజన్ ఆంధ్ర )**



ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మండల టాపరుగా నిలిచారు. దామరచర్ల మండలంలోని కల్లేపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన కట్ల హారిక 572 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా ,దామరచర్ల లోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాల కు చెందిన బాల వర్షిత 569 మార్కుల తో ద్వితీయ స్థానంలో నిలిచారు. దామరచర్ల గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని 567 మార్కుల తో తృతీయ స్థానంలో నిలిచారు. అనేక ప్రభుత్వ పాఠశాలలలో నూరు శాతం ఉత్తీర్ణత ను సాధించడం విశేషం.

## వృద్ధురాలిపై దాడి.చేసి బంగారం చోరీ..

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29,( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడ మండలం జప్తి వీరప్ప గూడెంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు వృద్ధురాలిపై దాడి చేసి బంగారం అపహరించిన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బైసాని లక్ష్మమ్మ ఇంట్లో నిద్రిస్తుండగా ఇరువురు గుర్తుతెలియని దుండగులు ఆమెపై దాడి చేసి 17 గ్రాముల బంగారు వస్తువులు అపహరించుకుపోయారు. కాగా గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వెళుతున్నట్లు గా సీసీ కెమెరాలు రికార్డ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. వారే ఈ చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ పీ ఎన్ డి ప్రసాద్ తెలిపారు.

## స్టేట్ 2వ ర్యాంకుతో జయ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం..

**సూర్యాపేట, ఏప్రిల్ 29:(విజన్ ఆంధ్ర):**



ఎస్ఎస్సి 2026 ఫలితాల్లో జయ పాఠశాల మరోసారి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈసారి స్టేట్ స్థాయిలో రెండో ర్యాంకు సాధిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. దాసరి రిత్విక 596 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు సాధించడం విశేషం. ఈ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు గణనీయమైన ప్రతిభ కనబరిచారు. మొత్తం 11 మంది విద్యార్థులు 590 పైగా మార్కులు సాధించగా, 61 మంది 580 పైగా, 143 మంది 570 పైగా, 238 మంది 560 పైగా, 330 మంది 550 పైగా, 586 మంది 500 పైగా మార్కులు సాధించారు. హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు 500 మార్కులకుపైగా సాధించడం పాఠశాల స్థాయి విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. 590 పైగా మార్కులు సాధించిన వారిలో దాసరి రిత్విక (596), బోడ ప్రసన్న (595), కట్ట దేవి ప్రియ (594), పోతుగంటి శ్రీశ్వాస (594), బుడిగ సాన్విక (593), తిప్పన శ్రీజ రెడ్డి (593), కై రోజు హేమంత్ సాయి (592), బూరెడ్డి హర్షిత (591), కక్కిరేణి ప్రజ్వల (591), నిమ్మల వైశాలి (591), తోవిటి సహస్ర (591) ఉన్నారు. ఈ సందర్భంగా జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మాలు మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**బీబీనగర్, ఏప్రిల్ 29 విజన్ ఆంధ్ర:**

బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు శ్రీ కాసుల సత్యనారాయణ గౌడ్ గారి మనవరాలి వివాహ వేడుక కుందన్ పల్లి ఆరాధ్య కన్వెన్షన్ లో జరగగా,పెళ్లి వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ , బిఆర్ఎస్ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు దేవరుప్పల పృథ్వీరాజ్ మరియు రాపర్తి రామకృష్ణ ,గోరుకంటి శివకుమార్,పొట్ట ఎల్లస్వామి,రాపర్తి శివ పాల్గొన్నారు.



## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన నిందితుడి అరెస్ట్

## నిందితుడు నుండి కారు స్వాధీనం

చిట్యాల ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):



విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని అడ్డుకొని,వారి పట్ల దురుసుగా ప్రవర్తించి పారిపోయిన నలుగురు నిందితుల ముఠాలో ఒకరిని చిట్యాల పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు అని సిఐ కైకూరు నాగరాజు తెలిపారు.చిట్యాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుడి నుంచి నేరానికి ఉపయోగించిన ఎపి 40 ఎఫ్ఎల్ 0512 నెంబర్ గల బెలోనా కార్ ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం ఈ నెల 25న విజయవాడ ఆటోనగర్ ప్రాంతంలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద ఒక వ్యక్తికి మాయమాటలు చెప్పి,ఫ్రాంక్ పేమెంట్ యాప్ ద్వారా నకిలీ మెసేజ్ పంపించి అతని వద్ద నుండి రూ.13 వేల నగదును దోచుకున్న నిందితులు హైదరాబాద్ వైపు పారిపోయారు. మార్గమధ్యలో చిట్యాల వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,నిందితులు పోలీసులకు సహకరించకపోగా వారిని నెట్టివేసి అక్కడి నుంచి తప్పించుకున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు చిట్యాల బస్టాండ్ వద్ద మాటు వేసిన ఎస్ఐ రవి కుమార్ సిబ్బంది,నిందితుల్లో ఒకరైన ఆంధ్రప్రదేశ్,అనకాపల్లి జిల్లాకు చెందిన బుద్ధ హేమసాయిని పట్టుకున్నారు.విచారణలో పట్టుబడిన నిందితుడితో పాటు మరో ముగ్గురు కలిసి ఏపీలో పలు నేరాలకు పాల్పడినట్లు తేలింది.ప్రస్తుతం పరారీలో ఉన్న హరి,సురేష్,బాలులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకోవడం తీవ్రమైన నేరమని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ రవి కుమార్, ఏఎస్ఐ,కానిస్టేబుళ్లు ఆనంద్,మహేష్, వెంకన్నలను నల్గొండ డీఎస్పీ శివ రామ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## శ్లోక ది స్కూల్‌కు పదో తరగతి ఫలితాల్లో ఘన విజయం..

సూర్యాపేట, ఏప్రిల్ 29:(విజన్ ఆంధ్ర):



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శ్లోక ది స్కూల్ మరోసారి అద్భుత ఫలితాలతో తన ప్రతిభను చాటుకుంది. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం అని తెలిపారు. క్రమశిక్షణతో చదివిన విద్యార్థులు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు.ఈ ఫలితాల్లో సింగం అక్షిత 600 మార్కులకు 591 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. శ్రీపాది శ్రీ విజ్ఞ 589, కొత్తపల్లి కౌశిక్ రెడ్డి 587, తొగర్ కీర్తిక 582, కుంచం వైష్ణవి 581, యార్రంశెట్టి హర్షిత 580, ఎం యశ్వంత్ 580, మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా 550కు పైగా మార్కులు సాధించిన వారు 32 మంది ఉండగా, మొత్తం 78 మంది విద్యార్థుల్లో 66 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల ఉన్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్యంగా, పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషంగా చెప్పుకోవచ్చు.ఈ ఘన విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలిచి, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు దారి చూపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,పాల్గొన్నారు.

## మిర్యాలగూడ దావత్ బిర్యాని యమ డేంజర్

### ఉడకని బిర్యాని తో సప్లై

### బిర్యానీ తిన్న వారికి వాంతులు

### పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ అధికారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 29(విజన్ ఆంధ్ర)



మిర్యాలగూడలోని హనుమాన్ పేట సమీపంలో గల దావత్ బిర్యాని పాయింట్ లో ఉడికి ఉడకని చికెన్ బిర్యానీ సప్లై చేయడంతో తిన్నటువంటి వ్యక్తులు వాంతులు చేసుకొని ఆస్పత్రుల పాలైన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తిరెడ్డి కుంట కు చెందిన పత్తిపాటి వెంకట్ తన స్నేహితులతో కలిసి హనుమాన్ పేటలో గల దావత్ బిర్యాని పాయింట్ లో చికెన్ బిర్యాని పార్సెల్సు తీసుకున్నారు. అనంతరం ఇంటికి వెళ్లి బిర్యాని కుటుంబ సభ్యులతో తింటుండగా చికెన్ ఎముక లో రక్తం ఉండడంతోపాటు చికెన్ సైతం సగం మాత్రమే ఉడకడం చూసి అవాక్కయ్యారు. అప్పటికే సగం బిర్యానీ తినడంతో బ్లడ్ వాసనకు కుటుంబ సభ్యులకు వాంతులు అయ్యాయి. వెంటనే దావత్ బిర్యాని పాయింట్ కి వెళ్లి ఇదేమిటి అని అడగడానికి వెళ్లిన సదరు వ్యక్తులపై దావత్ బిర్యాని సిబ్బంది అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు ఏం చేసు కుంటారో చేసుకోండి బిర్యాని అంతే ఉంటది, ఇష్టం ఉంటే తీసుకోండి, లేకుంటే లేదు అని బెదిరించడం విశేషం. ఫుడ్ సేఫ్టీ అధికారులు తగిన విధంగా తనిఖీలు చేయకపోవడం వల్ల రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు బిర్యాని పాయింట్ల నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినపడుతున్నాయి. కొన్ని రోజుల క్రితం సిక్స్ పార్టీ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆహార నిబంధనలు పాటించని హోటల్స్ పై దాడులు చేసి జరిమానాలు విధించినప్పటికీ ఆయా హోటల్స్ నిర్వాహకుల తీరు మారకపోవడం పట్ల పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా హోటల్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనికోరుతున్నారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో వాహనాల తనిఖీ

మునగాల ఏప్రిల్29 (విజన్ ఆంధ్ర)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అక్రమ మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు చేపట్టిన ఈ తనిఖీలలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. డాగ్ స్క్వాడ్ సాయంతో అనుమానాస్పద వాహనాలను గుర్తించి తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి యువతను పట్టిపీడిస్తుందని, యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, దీని బారి నుండి యువతని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం మరియు రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీలతో ప్రాంతంలో భద్రత మరింత బలపడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, కొండల్,కావ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

మునగాల, ఏప్రిల్29 (విజన్ ఆంధ్ర)



రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి అంతి ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్నీ ఖండించారు.. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ, హుజూ ర్నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసార్ల శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, పిట్టల శ్రీనివాస్, లింగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు

### ఒటెంద్దు నరసింహారెడ్డిపై గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

గరిడేపల్లి, ఏప్రిల్ 29 విజన్ ఆంధ్ర:



తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశ ారనే ఆరోపణలతో హుజూర్‌నగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి పై గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో గరిడేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు.మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గురించి అసభ్యకరంగా, రాజకీయ మర్యాదలకు విరు ద్ధంగా వ్యాఖ్యలు చేయడంబాధాకరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని ఆగ్రహంవ్యక్తం చేశారు.ల కాంగ్రెస్ నాయకు లు మాట్లా డుతూ, ప్రజల్లో ద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన వారిపై చట్టపరమై న చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఒటెందు నరసింహారెడ్డి వెం టనే తన వ్యాఖ్యలనువెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాం డ్ చేశారు.ఫిర్యాదుస్వీకరించినపోలీసులు కేసునుపరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే యువత భవిష్యత్తు సురక్షితం

గరిడేపల్లి, ఏప్రిల్ 29 విజన్ ఆంధ్ర



యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే వారి భవిష్యత్తు సురక్షి తం గా ఉంటుం దని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని గరిడేపలి లో డ్రగ్స్ నిర్మూలనపై అవగా హన కార్యక్రమంలో భాగంగా పోలీసులు బుధవారం సాయం త్రం ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ప్రయాణికు ల కు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ, డ్రగ్స్ యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదా ర్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం, చదువు, కుటుంబ భవిష్యత్తు తీవ్రం గా దెబ్బతింటుందని హెచ్చరించారు. డ్రగ్స్‌కు బానిసైన యువత నేరాల బాట పట్టే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.సమాజాన్ని మత్తు పదా ర్థాల బారినుంచి కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుం టోందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.ఈ ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుంకరి నగేష్, గోపి, ప్రశాంత్, మల్లయ్య, షబ్బీర్‌పాల్గొన్నారు.

# అత్యాధునిక టాస్ చికిత్సతో లివర్ క్యాన్సర్ రోగికి పునర్జన్మ

## మలక్ పేట్ యశోదా ఆసుపత్రిలో విజయవంతం

## మినిమల్ ఇన్వేసివ్ విధానంతో 60 ఏళ్ల రోగికి చికిత్స,ఎలాంటి క్లిష్టతలు లేకుండా డిశ్చార్జ్

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 29,(విజన్ ఆంధ్ర)**

హెపటోసెల్యులార్ కార్సినోమా అనే లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ చికిత్స ద్వారా విజయవంతంగా వైద్యం అందించారు.క్రానిక్ లివర్ డిసీజ్, టైప్-2 డయాబెటిస్, హైపంటెన్షన్‌తో బాధపడుతున్న రోగికి డా.రోహిత్ రెడ్డి ఎల్ పర్యవేక్షణలో, డా.సంకేత్ కులకర్ణి నేతృత్వంలో16 ఏప్రిల్ 2024 న టాక్ ప్రక్రియ నిర్వహించారు.ట్యూమర్‌కు రక్తాన్ని అందించే నాళాలను గుర్తించి సూపర్-సెలెక్టివ్ క్యాథెటరైజేషన్ ద్వారా డాక్సోరుబిసిన్ కీమోథెరపీని నేరుగా ట్యూమర్‌లోకి పంపించారు.అనంతరం ఎంబోలైజేషన్ ద్వారా ట్యూమర్‌కు రక్త సరఫరాను అడ్డుకున్నారు.దీంతో ఆరోగ్యకరమైన లివర్ కణజాలానికి నష్టం లేకుండా ట్యూమర్‌ను నియంత్రించారు.రోగికి ఉన్న ఇతర సమస్యల దృష్ట్యా డా.శశి కిరణ్ ఎ నెఫ్రాలజిస్ట్,డా.ఎన్.రవిశంకర్ రెడ్డి గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,డా. కృష్ణ మోహన్ రెడ్డి జి ఫిజీషియన్ సమన్వయంతో మల్టీడిసిప్లినరీ వైద్య సేవలు అందించారు.చికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉంది. లక్షణాల్లో గణనీయమైన మెరుగుదల కనిపించింది. ఎలాంటి క్లిష్టతలు లేకుండా కోలుకుని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ అయ్యారు.డా.రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, "లివర్ క్యాన్సర్ చికిత్సలో టిఏసిఈ ఒక అత్యంత సమర్థవంతమైన,టార్గెటెడ్ విధానం.క్రానిక్ లివర్ డిసీజ్ ఉన్న రోగుల్లో ట్యూమర్‌ను నియంత్రిస్తూ లివర్ పనితీరును కాపాడడం సాధ్యమవుతుంది" అన్నారు.డా.సంకేత్ కులకర్ణిమాట్లాడుతూ ,"ఇంటర్వెన్షనల్ రేడియాలజీ ద్వారా ట్యూమర్‌కు రక్తాన్ని అందించే నాళాలను ఖచ్చితంగా గుర్తించి నేరుగా కీమోథెరపీ అందించడం వల్ల శరీరంపై ఇతర దుష్ప్రభావాలు తక్కువగా ఉంటాయి"అని వివరించారు.డా. ఎన్.రవిశంకర్




రెడ్డి మాట్లాడుతూ,"లివర్ క్యాన్సర్ రోగులకు హెపటాలజీ, ఆంకాలజీ ఇంటర్వెన్షనల్ రేడియాలజీ విభాగాల సమన్వయం ద్వారా మాత్రమే సరైన చికిత్స అందించి మంచి ఫలితాలు సాధించవచ్చు" అన్నారు.ఈ కేసు యశోదా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా విధానాలు,ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నైపుణ్యం,సమగ్ర మల్టీడిసిప్లినరీ వైద్య సేవలకు నిదర్శనమని యాజమాన్యం పేర్కొంది.అత్యాధునిక కాథ్‌ల్యాబ్, ఆధునిక ఐసీయూ పర్యవేక్షణ వ్యవస్థలు, అనుభవజ్ఞులైన నిపుణుల సమన్వయంతో ఈ క్లిష్ట కేసును విజయవంతంగా నిర్వహించామని తెలిపింది.మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ,యశోదా ఆసుపత్రులు అత్యాధునిక సాంకేతికత,అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో క్లిష్టమైన క్యాన్సర్ కేసులను విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.సమయానికి సరైన నిర్ధారణ,ఆధునిక చికిత్సా విధానాలతో రోగులకు మెరుగైన జీవన నాణ్యతను అందించడం తమ లక్ష్యమని చెప్పారు.

**ప్రారంభ దశల్లో లక్షణాలు కనిపించవు..**

హెపటోసెల్యులార్ కార్సినోమా ప్రారంభ దశల్లో లక్షణాలు చూపించదు.హై రిస్క్ వ్యక్తులు క్రమం తప్పకుండా స్క్రీనింగ్,ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.మరిన్ని వివరాలకు ఎ. వాసు కిరణ్ రెడ్డి-9705771230, 9949998378కుసంప్రదించాలని కోరారు.

# పదిలో 593మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన సహన

**అనంతగిరి, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన రామినేని సహన బుదవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 593/600 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది.హైదారాబాద్ లోని మియాపూర్ శ్రీ చైతన్య పాఠశాలల్లో చదువుతున్న రామినేని సహానా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందించారు.ఈ సందర్భంగా అమీనాబాద్ కు చెందిన పలువురు మాట్లాడుతూ 10వ తరగతిలో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం అంటే, అది అపారమైన కష్టానికి ప్రతిభకు నిదర్శనం అన్నారు.భవిష్యత్ లో ఉన్నత చదువులు అభ్యసించి గ్రామానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని కాంక్షంచారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ,సరైన మార్గదర్శకత్వంతో విద్యార్థులు అద్భుత విజయాలు సాధించగలరని తెలిపారు.విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన తల్లితండ్రులను గ్రామస్తులు అభినందించారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో శ్రీ చైతన్య విజయభేరి

**కోదాడ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర):**



2025-26 ఎస్ఎస్సి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు వంగవీటి పూజిత లక్ష్మి595, అప్పన జశ్వీత 594 మార్కులతో కోదాడ టౌన్ ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరితోపాటు 580 పైగా మార్కులు 27 మంది విద్యార్థులు సాధించడం అదేవిధంగా 100 శాతం ఫలితాలతో ఉత్తీర్ణత సాధించడం అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను ఈజీఎం మురళీకృష్ణ అభినందించారు.

**పూజిత లక్ష్మి ప్రభంజనం..**

కోదాడ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన వంగవీటి పూజిత లక్ష్మి పదవ తరగతి ఫలితాలలో 595 మార్కులు సాధించింది పూజిత తండ్రి వి రామ నరసింహారావు తల్లి స్వప్న ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నా విజయానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం పాఠశాల ప్రతిష్ట ప్రణాళికలతో ఉపాధ్యాయుల ప్రోత్సాహం నా విజయాన్ని కారణమని అన్నారు. మా పాఠశాల వారు అందించిన రివిజన్ ప్రోగ్రాం, స్టడీ మెటీరియల్ నా విజయానికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు.

**ఏ జశ్వీత విజయభేరి..**

శ్రీ చైతన్య పాఠశాల కోదాడకు చెందిన ఏ జశ్వీత 594 మార్కులతో విజయవరీ మోగించింది తండ్రి శ్రీనివాస రావు వడ్ల వ్యాపారి తల్లి బిజినెస్ చేస్తూ కష్టపడి చదివించినారన్నారు. పట్టుదల కృషి నిరంతరం ప్రణాళికతో విజయాన్ని సాధించవచ్చు అని జశ్వీత తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్స్ గోపాలస్వామి, వీరారెడ్డి, ప్రవీణ్, డీన్స్, ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బైపాస్ లో కారు భీబత్సం..రెండు బైకుల్ని, పాదాచారిని ఢీ

## ఒకరి మృతి, ఇరువురికి గాయాలు

## పెద్దఎత్తున రాస్తారోకో

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర ):**

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ లో అతి వేగంగా వచ్చిన కారు బీభత్సం సృష్టించింది.. రెండు బైకుల్ని.. పాదాచారిని.. ట్రాక్టర్ ను ఢీ కొట్టింది.. ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇరువురు గాయాల పాలైన సంఘటన జరిగింది. దీంతో క్రోపోద్రిక్తులైన మృతుని బంధువులు, గ్రామస్తులు నందిపాడు బైపాస్ వద్ద భారీ ఎత్తున నిరసన, రాస్తారోక కార్యక్రమంచేపట్టారు.స్థానికులు, బాధిత బంధువులు తెలిపిన వివరాల మేరకు గుంటూరు వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న టిఎస్ 16 ఇ ఎక్స్ 0015 నెంబర్ గల కారు బైపాస్ వద్ద ఓ లారీని ఓవర్టేక్ చేసే క్రమంలో అదే సమయంలో బైక్ పై వెళుతున్న మైసమ్మ కుంట తండాకు చెందిన ధనావత్ భాస్కర్ తప్పించే క్రమంలో బలంగా ఢీ కొట్టింది,అదే స్పీడులో రోడ్డుపక్కగా నిల్చున్న అదే గ్రామానికి చెందిన మెగావత్ మంగ్త (45) ను బలంగా ఢీ కొట్టడంతో పాటు రోడ్డుపై వెళ్తున్న మరో పాదాచారి సమ్మెటి సన్నీని ఢీ కొట్టి సమీపంలో నిలుచున్న టాక్టర్ను ఢీ కొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో మంగ్త తీవ్ర గాయాలతో చనిపోగా, భాస్కర్ కాళ్లు విరిగిపోయాయి, సన్నీకి గాయాలయ్యాయి. ప్రమాదం పై సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మైసమ్మ కుంట తండా గ్రామస్తులు, పలువురు నాయకులు ఘటన స్థలానికి చేరుకొని భారీ ఎత్తున నిరసన చేపట్టారు. సుమారు మూడు గంటలు రోడ్డుపై బైఠాయించడంతో అద్దంకి-నార్కట్పల్లి రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. బైపాస్





నందిపాడు చౌరస్తా సమీపంలోనే రెండు వైన్స్ లు ఏర్పాటు చేయటం వలన తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోగా కొందరు క్షతగాత్రులుగా మిగిలారని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అండర్ పాస్ లు,ఫ్లైఓవర్లు కడతామని హామీలిచ్చిన నాయకులు ఇంతవరకు అమలు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి అంటూ ఆందోళనకారులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నష్ట పరిహారం చెల్లించాలని, హామీ ఇచ్చేందుకు ఎమ్మెల్యే తరలిరావాలంటూ భీష్మించుకుని కూర్చోవడంతో చాలా సమయం నిరసన కొనసాగింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడినపటికి ఫలితం లేకపోవడంతో మిర్యాలగూడ ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు హామీ మేరకు నిరసన విరమించారు.

# ఆలయ నిర్మాణానికి భూమిపూజ..

## హాజరైన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 29 విజన్ ఆంధ్ర**

: పట్టణంలోని 41వ డివిజన్ పద్మావతి నగర్ కాలనీలోని పార్కులో నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని.. ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పద్మావతి నగర్‌లో ఆలయ నిర్మాణంతో కాలనీకి కొత్త కళ రానుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి నల్ల గేహాళశ్రీ

ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 29 (విజన్ ఆంధ్ర) మోరిపిరాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు మాజీ విద్యాకమీటి చైర్మన్ కీ శే నల్ల కృష్ణ స్వామి కుమార్తె నల్ల గేహాళశ్రీ మోటకొండూరు మండలంలోని మహాత్మాజ్యోతిభా పూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని వెల్లడించిన పదవతరగతి ఫలితాల్లో గేహాళశ్రీ 560 మార్కులు సాధించింది.తన తండ్రి కలలు కన్న ఉన్నత విద్య అభ్యాసనం కోసం కష్టపడి మంచి మార్కులు సాధించి తొలిమెట్టు ఎక్కిన గేహాళను పలువురు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

